2 లో..




## హుజూర్ నగర్ కు మణిహారంలా ఔటర్ రింగ్ రోడ్

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 27 నవంబర్ 2025 పేజీలు : 14

### ఎన్నికల నిర్వహణకు అవసరమైన

# అన్ని చర్యలు తీసుకోవాలి



**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, పంచాయతీ అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్**



**నల్గొండ నవంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, పంచాయతీ అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్షించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు, పిఓ, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని రకాల కమిటీలను చైతన్యం చేయాలని, అవసరమైన బందోబస్తు ప్రణాళిక, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల సంఘానికి నివేదిక పంపించాలన్నారు. నోడల్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఈనెల 27 నుండి స్వీకరించనున్న మొదటి విడత నామినేషన్ల సందర్భంగా ఆర్ ఓ ల తో తక్షణమే టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్లకు తీసుకున్న చర్యలు, బందోబస్తు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు.



## బెల్ట్ షాపులను మూసివేస్తామని ప్రమాణం చేసే సర్పంచ్ అభ్యర్థులకే ఓటు వేయండి

2

తెలంగాణ మలిదశ ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్

## గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

2



# పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీ నిర్వహించిన ఏసీపి

**తుర్కపల్లి మండలం ,నవంబర్ 26 (ప్రజా జ్యోతి)**

తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను స్టేషన్ బుధవారం వార్షిక తనిఖీలు భాగంగా ఏసీపి శ్రీనివాస్ నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా కేసు ఫైల్స్ ,రికార్డులను, పోలీసు వాహనాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, పోలీసులు పాల్గొన్నారు




### గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి

## పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలి

2 లో..



## రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధి

6 లో..



# హుజూర్ నగర్ కు మణిహారం లా ఔటర్ రింగ్ రోడ్

**-రాష్ట్రము లోనే మొదటి సారిగా ఆర్ బి గెస్ట్ హౌజ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం**

**-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్ నగర్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్ మణిహారం లా ఉంటుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 6.0 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఔటర్ రింగ్ రోడ్డు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2013 లో 22 కోట్ల రూపాయలతో పట్టణనికి ఒక వైపు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించామని, తిరిగి ఇప్పుడు 6 కోట్ల రూపాయలతో రెండు కిలోమీటర్లను పూర్తి చేసి హుజుర్నగర్ పట్టణానికి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో పట్టణంలోకి వాహనాలు రాకుండా బయట నుండే వెళ్లడంతో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని, ఔటర్ రింగ్ రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం 7.5 కోట్లతో నిర్మాణం జరుగుతున్న జూనియర్ కాలేజీ, 4.5 కోట్లతో నిర్మాణం జరిగితున్న డిగ్రీ కాలేజీ, 8.0 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న డివిజనల్ కార్యాలయం, ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ నిర్మాణం పనులను మంత్రి పర్యవేక్షించి పనుల నాణ్యత పాటిస్తూ, మే నెల చివరి నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకు తీసుకొని రావాలని ఆదేశించారు. తదుపరి ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రములోనే మొదటి సారిగా ఆర్ %డ% బి గెస్ట్ హౌజ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ప్రభుత్వ



కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించి పబ్లిక్ లీజ్ పద్ధతి ద్వారా అద్దెకు ఇవ్వాలని తద్వారా లభించే అద్దె ఆదాయాన్ని కార్యాలయ భవనం లో మెరుగైన సౌకర్యలతో మౌలిక వసతుల అభివృద్ధి చేసుకోవచ్చు అని తెలిపారు. ఇరిగేషన్ డివిజన్ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.కార్యక్రమాలలో ఆర్ %డ% బి ఈఈ సీతారామయ్య, డి ఈ రమేష్, టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి డి ఈ రమేష్, ఇరిగేషన్ ఈ ఈ రామ కిషోర్,డి ఈ సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరైనారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసివేస్తామని ప్రమాణం చేసే సర్పంచ్ అభ్యర్థులకే ఓటు వేయండి

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకోవాలి.....**

**తెలంగాణ మలిదశ ఉద్యమ నేత సంజయ్ దాస్ గౌడ్**

**నల్గొండ నవంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు కోసం అత్యంత కీలకమైన అంశం బెల్ట్ షాపుల మూసివేత కు ముందుకు వచ్చి ప్రమాణం చేసే సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ విజ్ఞప్తి పిలుపునిచ్చారు. గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ దుకాణాల వల్ల కుటుంబాలు దెబ్బతింటున్నాయి, యువత చెడు మార్గాల బారిన పడుతున్నారు, సమాజంలో అనేక అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితిని పూర్తిగా అరికట్టాలి అనేవారే నిజమైన ప్రజాప్రతినిధులు. అందుకే బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేస్తామని స్పష్టంగా హామీ ఇచ్చే అభ్యర్థులకు మాత్రమే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయాలి....

రాష్ట్రంలో తన నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యం కోసం బెల్ట్ షాపులను ముసివేయించిన ఏకైక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అన్ని రాజకీయ పార్టీల నేతలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం శాంతి, భద్రత, అభివృద్ధి కోరుకుంటోంది. ఈ లక్ష్యాలను సాధించడానికి బెల్ట్ షాపుల నిర్మూలన మొదటి అడుగు. సమాజం కోసం పని చేయాలనే నిబద్ధత ఉన్న, గ్రామాన్ని మద్యం సమస్యల నుంచి విముక్తి చేయాలనుకునే అభ్యర్థులను ప్రజలు ముందుకు తీసుకురావాలి కోరారు. గ్రామ అభివృద్ధికి, యువత భవిష్యత్తుకి, కుటుంబాల రక్షణకి బెల్ట్ షాపులను మూసివేస్తామని హామీ ఇచ్చిన అభ్యర్థులకే ఓటు వేయండి అని సంజయ్ దాస్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ నవంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



: గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఉదయాదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించిన ఆర్వోలు,(స్టేజ్- వన్) ఏఆర్వోలు, ఎంపీడీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి విడతన 14 మండలాలలోని 117 క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటించాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీ డి వో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, డి పి ఓ వెంకయ్య, నల్గొండ ,చండూరు ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, శ్రీదేవి, హాజరయ్యారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట కలెక్టరేట్,నవంబర్ 26(ప్రజాజ్యోతి)**

:బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న సూర్యాపేట డివిజన్ కు సంబంధించిన ఆర్వోలు,( స్టేజ్- వన్ ) ఏఆర్వోలు,ఎంపీడీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదటి విడతన 8 మండలాలలోని 159 గ్రామపంచాయతీలు, 1442 వార్డులకు 44 నామినేషన్ కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని,సమయపాలన పాటించాలని,నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు.ఎంపీ డి వో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశమునకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిపిఓ యాదగిరి,డి ఆర్ డి ఏ పి డి వి అప్పారావు తదితరులు హాజరయ్యారు.



# ఘనంగా మైనారిటీ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం



## -విద్యార్థులచే మాక్ పార్లమెంట్ ప్రదర్శన

**హుజూర్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో ఘనంగా దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు మాక్ పార్లమెంట్ ప్రదర్శన నిర్వహించారు.భారత రాజ్యాంగ గొప్పతనం, పునాది విలువలు, హక్కులు కర్తవ్యాలపై చక్కటి ఉపన్యాసాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా బేగం ఉపాధ్యాయులు శైలజ, నస్రీన్ షబానా,జయ, నాగ జ్యోతి, సునీత,పావని, రవళి, నస్రత్ రత్నకుమారి,ఉమ, జకీయ, పుష్పరాణి, మృదుల,స్వాతి,భవాని,ఉష, కళ్యాణి,స్వప్న, నసీమ, నజీమ సాబెర, సబీహా, ఉషాలక్ష్మి,వసంత,, ఫర్హాత్,దివ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆశావహులకు ఆప్షన్

**-తొలుత సర్పంచ్ ఎన్నికలపై గురి**

**-ఓడినా 'పరిషత్' ఉందనే ధీమా**

**-ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నం**

**-గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి**

**నిడమనూరు,నవంబర్ 26(ప్రజాజ్యోతి):**

సర్పంచ్ ఎన్నికలను తొలుత నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాటి రిజర్వేషన్లు సైతం ఖరారు చేసింది. దీంతో స్థానిక ఎన్నికల్లో పోటీకి ఉవ్విళ్లూరుతున్న ఆశావాహులకు సర్కారు నిర్ణయం మంచి ఆప్షనల్ లా కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో ఓటమి పాలైనా.. త్వరలోనే నిర్వహించనున్న పరిషత్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల తరపున మరోమారు పోటీ చేయచ్చనే ఉద్దేశంతో పల్లెపోరుకు జై కొడుతున్నారు. షెడ్యూల్ సైతం ప్రకటించడంతో ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**-ఆశపడి.. నిరాశకు గురై**

రాజకీయ పార్టీల పరంగా జరిగే పరిషత్ ఎన్నికలను మొదట నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఆ దిశగా నోటిఫికేషన్ సైతం సెప్టెంబర్ లో విడుదల చేసింది.ఎంపిటిసి, జెడ్పీటిసిగా పోటీ చేయాలని భావించిన ఆశావాహులు సైతం అందుకు సన్నద్ధమయ్యారు. ప్రధాన పార్టీల తరపున టికెట్లను



దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. బీసీ రిజర్వేషన్ల పెంపును కోర్టు సమర్థించకపోవడంతో ఈ ప్రక్రియకు బ్రేక్ పడింది. దీంతో వారు నిరాశ చెందారు. తాజాగా పరిషత్ కు బదులు తొలుత పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సర్పంచ్లు, వార్డు మెంబర్ల రిజర్వేషన్లు 50శాతం దాటకుండా ఖరారు చేస్తు గెజిట్ కూడా ప్రకటించింది.

**-బీసీల్లో ఆవేదన..**

అక్టోబర్ లో 42శాతం రిజర్వేషన్లను ప్రకటించడంతో బీసీ స్థానాలు భారీగా పెరిగాయి. రిజర్వేషన్ కలిసిరావడంతో ఆయా కులస్తులు పోటీకి సిద్ధమైయ్యారు. తాజాగా ఆ స్థానాలు తగ్గించి ఖరారు చేయడంతో ఆయా కులాలకు సంబంధించి ఆశావహుల్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది. నిన్నమొన్నటి వరకు పోటీకి ఉత్సాహం చూపిన వారి అంచనాలు ఒక్కసారిగా తారుమారైయ్యాయి. కొత్త రిజర్వేషన్లతో పోటీకి అవకాశం లేకుండా పోయిందనే ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.

**-సర్పంచ్ గా ఓడినా.. పరిషత్ పై ధీమా...**

గ్రామ ప్రథమ పౌరుడి హొదా దక్కించుకునేందుకు రాజకీయ పార్టీల్లోని చోటామోటా నాయకులు ఆశపడుతుంటారు. పార్టీయేతర ఎన్నికలు అయినప్పటికీ పార్టీల మద్దతు ఉంటే గెలుపు సునాయాసమవుతుందని భావిస్తుంటారు. పరిషత్ ఎన్నికలు పార్టీ పరంగా జరగనుండటంతో ఆ ఎన్నికల్లో పార్టీల గుర్తుపై పోటీ చేసి



ఓడిపోతే సర్పంచ్ గా మళ్లీ అవకాశం దక్కే పరిస్థితి ఉండదు. దీంతో పంచాయతీ పోరు అలాంటి అభ్యర్థులకు మంచి ఆప్షన్ కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతు న్నారు. గెలిస్తే సర్పంచ్ గా గ్రామంలో పెత్తనం చేసే అవకాశం లభిస్తోంది. ఒకవేళ ఓడిపోతే పరిషత్ ఎన్నికల్లో మరోసారి అదృష్టం పరీక్షించు కోవచ్చని భావిస్తున్నారు.

**-మొదలైన సందడి..**

పంచాయతీ పోరుకు ముహూర్తం దగ్గరపడుతుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ప్రస్తుతం పల్లెల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్లు.. ఎవరు పోటీ చేస్తున్నారు.. వంటి అంశాలపైనే చర్చ సాగుతోంది. ఆయా పార్టీ లనుంచి ముగ్గురు, నలుగురు అభ్యర్థులుంటే సర్పంచ్గా ఎవరు పోటీ చేయాలి, ఎంపీటీసీగా ఎవరు బరిలో నిలువాలనే దానిపై చర్చలు జరు పుతున్నారు. కొంతమంది రెండింటిలోనూ పోటీ చేసేందుకు తహతహలాడుతున్నారు. అలాంటి వారు గెలుపుకోసం ప్రజల మద్దతు కూడగట్టుకు నేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. నిన్నటి వరకు చూసిచూడనట్లుగా వెళ్లే వారు ఆగి మరి పలకరించి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసు కుంటున్నారు. శుభకార్యాలయాలు ఉందని తెలిస్తే చాలు వారి ఇళ్లు, ఫంక్షన్ ళ్లకు పిలవకుండానే హాజరవుతున్నారు.

# వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలి

**హుజూర్ నగర్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి)**



సంపదను సృష్టిస్తూ దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషణ బోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకుతినటానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవటానికి బట్ట కరువైందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000 ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు చేయటం సిగ్గుచేటు అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికులు సంపాదించే సంపాదనలో 90 శాతం విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు నెలకు 7500 పింఛన్ మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వచ్చిన వ్యవసాయతర కార్మికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున వారికి ఉపాధి కల్పించాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిబ్బంది వేతనాలు పెంచాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. అధిక ధరలను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయి అన్నారు. అసైన్మెంట్ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణమహొూత్సవం






**మిర్యాలగూడ, నవంబర్ 26,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణం లోని పెద్ద బజారు నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 33 వ, వార్షిక కళ్యాణ మహొూత్సవం ఘనంగా నిర్వహించారు.స్వామివారికి తెల్లవారుజామున సుప్రభాత సేవ, అభిషేకము,మామిడి తోరణం, అలంకరణ, బాలభోగం, పల్లకి సేవ ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు పురాణం రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామివార్ల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ అనంతరం ఆశీర్వచనం తీర్థ గోష్టి, అన్నప్రసాద వితరణ, పవళింపు సేవతో స్వామివారి కల్యాణ ముగింపు వేడుక కనుల పండుగగా జరిగినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రంగయ్య, గొళ్ళ రంగయ్య తెలిపారు. ఈ వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# దేవరకొండలో సేవలందించి పదోన్నతి పొందిన పి. మౌనిక ఐపీఎస్ కు విలేకరుల అభినందనలు



**కొండమల్లేపల్లి,నవంబర్ 26,(ప్రజాజ్యోతి)**

దేవరకొండ ఏఎస్పీగా శ్రద్ధా, క్రమశిక్షణతో ప్రజా భద్రత సేవలు అందించి, పదోన్నతితో అదిలాబాద్ అడిషనల్ ఎస్పీగా బదిలీపై వెళు_న్న శ్రీమతి పి. మౌనిక ఐపీఎస్ గారికి కొండమల్లేపల్లి మండల పత్రిక విలేకరులు శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని విలేకరులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి పలకరించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రజా సేవలు అందించాలని ఆకాంక్షించారు. దేవరకొండ ప్రాంతంలో ఆమె నిర్వహించిన కృషి, ప్రజలకు చేరువైన విధానాన్ని ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు.

# అయ్యప్ప ఆలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠ

**కొండమల్లేపల్లి,నవంబర్ 26,(ప్రజాజ్యోతి):**

స్థానిక శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠా కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితులు పాలకుర్తి దేవి ప్రసాద్ శర్మ, కిరణ్ కుమార్ శర్మల నేతృత్వంలో హొూమం, విశేష పూజలు నిర్వహించి ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు.దేవాలయ అధ్యక్షుడు నాయిని మాధవరెడ్డి, నీల లక్ష్మయ్య, బుచ్చిరెడ్డి, చందా ధనుంజయ, నీల విజయ్, అయ్యప్ప గురుస్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజారులు పాల గణపతి శర్మ, పాల జయప్రకాష్ శర్మ, డేరం జయప్రకాష్ శర్మ, దృత్విక్ శర్మ వేదమంత్రోచ్చారణతో పూజావిధులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఉట్కూరు వేమన్ రెడ్డి, బూడిద శ్రీనివాస్ యాదవ్, ఊరే నరేష్, మేస్త్రి లక్ష్మయ్య, సత్యం, కుంభం యాదగిరి గౌడ్, బోడ అశోక్, వద్యా అజయ్ పాల్గొన్నారు.



# వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర 26(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీసుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం మూల విరాట్ కు మహా ద్రవ్యాభిషేకం, సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ, సాయంత్రం సర్వకార దీపాలంకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ మాట్లాడుతూ సుబ్రహ్మణ్య షష్టి రోజున భక్తి శ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆరాధిస్తే కోరికలు నెరవేరుతాయని, ఆపదలు తొలగిపోతాయని అన్నారు.స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు అనంతుల గణేష్ రామలింగయ్య,ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ,అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల సందీప్, అనంతుల శ్రీనివాస్,సుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చింతకుంట్ల మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను గారి దశదిన కర్మలో పాల్గొన్న వేణుధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి,నవంబర్ 26,(ప్రజాజ్యోతి)**

చింతకుంట్ల మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను గారి మరణం పట్ల నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈరోజు నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, పీఏసీసీ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రుద్రమ్మ శ్రీను గారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చి, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శీను గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన వారిలో కొల్ ముంతల్ పహాడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్,కోర్ర తండా మాజీ సర్పంచ్ లచ్చిరాం నాయక్,చిన్న అడిశార్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఏకుల అంబేద్కర్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు శివ, మోహిన్,కాంగ్రెస్ పార్టీ మహిళా కొండమల్లేపల్లి మండల అధ్యక్షురాలు వెంకటమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్ ల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలి



**ఆలేరు నవంబర్ 26 (ప్రజా జ్యోతి)**

భారత వ్యవసాయ రంగాన్ని,రైతాంగాన్ని అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాలకు అప్పజెప్పడంలో మోడీ ప్రభుత్వం ముందున్నదని,కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా ముందుకు తెచ్చి అమలుకు పూనుకోవడం ఫలితంగా రైతాంగం,కార్మిక వర్గం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టబడ్డారని ఈ పరిస్తితులలో రైతాంగం,కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ పిలుపు నిచ్చారు.బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఎస్ కే ఎం,కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఆలేరు లో ఏ ఐ కె ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు,రైతు సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా దేశ రైతాంగం వ్యతిరేకించి పోరాడిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి,అమెరికా సామ్రాజ్యవాదం దేశ వ్యతిరేక ఆంక్షలు,సుంకాలను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి,కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి,విద్యుత్ సంస్కరణలను,స్మార్ట్ మీటర్ ల ఏర్పాటు ప్రయత్నాలను నినదించారు.

# భారత రాజ్యాంగం అందరి హక్కులకు రక్షణ కల్పిస్తుంది

### ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి





**నల్గొండ నవంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

భారత రాజ్యాంగం అందరి హక్కులకు రక్షణ కల్పిస్తుందని ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం లోని మౌలిక హక్కులు, బాధ్యతలు ప్రతి పౌరుడు తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు, అధికారులు రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సోదర భావం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత భారత రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమానికి చండూర్ ఆర్డీవో శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో మోతిలాల్ నాయక్, సి సెక్షన్ సూపరింటిండెంట్ కృష్ణమూర్తి హాజరయ్యారు.

# జీవో నెంబర్ 14 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్

నాంపల్లి, నవంబర్,26(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ గూగులోతు దేవా సింగ్ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ మహారాజ్ మాట్లాడుతూ బీసీ ల రిజర్వేషన్లను 23% తగ్గించిన జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ఆపేయాలని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ ల రిజర్వేషన్లు 50% మించకూడదని మొన్న తెచ్చిన జీవో నెంబర్ 46 ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ లు సామాజిక కార్యకర్తలు, పౌర సమాజాన్ని కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టి, ప్రేక్షక పాత్ర వహిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ లను కూడా ఎండగట్టాలన్నారు. జీవో నెంబర్ 46 కి వ్యతిరేకంగా నేడు, ఎల్లుండి ధర్నాలు, నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మండల నాయకులు రమేష్, శివ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# రాజేష్ మృతికి కారకులపై 306, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### అమాయకమైన దళితులను చంపి డబ్బు ఆశ చూపి తప్పించుకోవడం బాధాకరం

### రిటైర్డ్ హైకోర్టు జడ్జితో రాజేష్ మృతి పై విచారణ జరపాలి

### పోలీసుల చిత్రహింసలతోనే రాజేష్ మృతి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

**కోదాడ టౌన్, నవంబర్ 26(ప్రజా జ్యోతి):**





దళిత మాదిగ యువకుడు రాజేష్ మృతి కేసులో కారకులపై 306, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలో రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నాలుగు రోజులపాటు పోలీసులు చిలుకూరు, కోదాడ రూరల్ స్టేషన్లకు తిప్పి చిత్రహింసలు పెట్టడం మూలంగానే రాజేష్ మరణించాడని ఆయన ఆరోపించారు. దీనికి బాధ్యులైన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి, సిఐ,డిఎస్పీ లపై కేసు నమోదు చేయాలన్నారు. అమాయక దళితులను చంపి, కేవలం డబ్బు ఆశ చూపడం ద్వారా నిందితులు చట్టం నుండి తప్పించుకోవాలని చూస్తున్నారని, ఇది అత్యంత బాధాకరమని అన్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి నిందితులను తప్పించేందుకు డబ్బు ఆశ చూపి కేసును నీరుగార్చారని అన్నారు. మా దళితుల ప్రాణాల విలువ కేవలం ఎనిమిది లక్షలు, ఇల్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగంతో లెక్క కట్టారని జరిగిన పరిణామాలు చూస్తుంటే దళితుల మాన, ప్రాణాలకు విలువ లేదనిపిస్తుంది అన్నారు. వర్గీకరణకు సహకరించిన మంత్రి ఉత్తమ్ అంటే తమకు గౌరవం ఉందని కానీ ఆయన సతీమణి శాసన సభ్యురాలు బాధితులకు అండగా నిలవకుండా నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్ర డీజీపీని కలిసి రాజేష్ మృతి పై నివేదికను అందిస్తామని తెలిపారు. వెంటనే రిటైర్డ్ హైకోర్టు జడ్జి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, జిల్లా ఇన్చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ జిల్లా అధ్యక్షులు రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ చీమ శ్రీనివాసరావు, కర్ల నరసయ్య, బిజెపి పార్టీ జిల్లా కో కన్వీనర్ జల్లా జనార్ధన్ రావు, చెరుకుపల్లి శ్రీకాంత్, పగిడిపల్లి ప్రేమ్, ఏపూరి సత్యరాజు, కుక్కల కృష్ణ, కుడుముల శీను, కాంపాటి ఉపేందర్ కుడుముల రాజు, సోమపంగు సురేష్, పిడమర్తి మధు, రాయల గోపి, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, మల్లెపంగు సూరి, పందింటి నవీన్ కుమార్, బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్రుడు, ఇంజమూరి మల్లయ్య, మొలుగూరి రాజు, కొండపల్లి సూర్య ప్రకాష్, ఆకారపు ఏడుకొండలు, కాంపాటి శివాజీ, అమరబోయిన కనకారావు, కర్ల శివ, ఏర్పుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం బంగ్లా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బయ్యం సుజాత వెంకన్న

**నాగారం నవంబర్ 26 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భయం సుజాత వెంకన్నను బలపర్చినట్లు గ్రామ శాఖ అధ్యక్షులు కొండ్రెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శక్తివంచన లేకుండా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన రామ్మూర్తి ముకుంద రెడ్డి లింగారెడ్డి కన్నెబోయిన అంజయ్య యాకూబ్ వీరన్న యాదగిరి వెంకన్న ఉప్పలయ్య నాగరాజు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి):

పురపాలక కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలను గురు స్వామి చిలువేరు బాల శ్రీరాములు, చిలువేరు బాల నరసింహ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని ఆకర్షణీయంగా అలంకరించి, సుబ్రహ్మణ్య స్వామివారికి మేలుకొలుపు, అభిషేకం, కలశాభిషేకం, ప్రత్యేక పాలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి భజనల నడుమ అయ్యప్ప స్వాములంతా కలిసి పల్లకీ సేవను అంగరంగ వైభవంగా ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బొడిగ బాబు, తండ వెంకటేశం, గంగాపురం వెంకటేశం, ఎన్నం శివకుమార్, జిల్లా వెంకటేశం, కొట్టం కరుణాకర్ రెడ్డి, శెట్టి శ్రీనివాస్, దోర్నాల గణేష్, జయపాల్, బద్దం జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులను అభివృద్ధి

## జిల్లాలో అన్ని రహదారుల అభివృద్ధికి కృషి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## 50 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన

**నల్గొండ నవంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని నాగార్జునసాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేశిపురం ఎల్లమ్మ దేవాలయం వరకు మహబూబ్నగర్- నల్గొండ రహదారి ని నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ తో సహా నిర్మించేందుకు ఉద్దేశించి 50 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వారం రోజుల్లో సాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేషి పురం వరకు నిర్మించే నాలుగు లైన్ల రహదారి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ధర్వేశిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని దర్వేషిపురం వద్ద ఇదివరకే 12 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డుతో పాటు , సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ మీడియన్ కట్టించామని తెలిపారు. అలాగే కొత్తపల్లి ముషంపల్లి రహదారుల తోపాటు, జిల్లాలో అన్ని రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అన్ని గ్రామాలకు రోడ్లతో పాటు, మురుగు కాలువలను నిర్మిస్తున్నామని, ఏఎంఆర్పి కాలువల లైనింగ్ కు 450 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. నల్గొండ పట్టణంలో ప్రధాన రహదారుల అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, బైపాస్ రహదారి చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలే బస్సులను నిర్వహించుకునేలా బస్సులు ఏర్పాటు చేసామని, 5 లక్షల రూపాయలతో ఒక్కొక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, రైతు భరోసా, సన్న బియ్యం, సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఇల్లు లేని పేదవారు ఉండకుండా ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. ప్రతి గ్రామంలో రేషన్ షాపు ఉండేలా చూసామని, తన నియోజకవర్గంలో 18 కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేశామన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే మూడేళ్లలో గ్రామాల స్వరూపాలను మారుస్తామని తెలిపారు. నల్గొండ పట్టణంలో దశలవారీగా ఇల్లు లేని వారందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరిగిందని, నల్గొండ నియోజకవర్గంలో కనగల్, తిప్పర్తి, నల్గొండ మండలాలలో మహిళల చేత రైస్ మిల్లుల నిర్వహణకు రైస్ మిల్లు కట్టించి ఇస్తామని, తద్వారా వారికి వచ్చే లాభాన్ని మహిళా సంఘాలు పంచుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు .ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ



పట్టణంలో నిర్మించిన బొట్టు గూడ ప్రభుత్వ పాఠశాలను డిసెంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. నీటిపారుదల అభివృద్ధిలో భాగంగా సొంత నిధులు వెచ్చించి ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్, కంపచెట్లను తొలగించడం, బ్రాహ్మణవెల్లెముల ద్వారా చెరువులను నింపడం వంటివి చేసామని ఆయన వెల్లడించారు. ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# కాంగ్రెస్ మోసం చేసిందంటూ మిర్యాలగూడలో బీసీల ర్యాలీ

**మిర్యాలగూడ, నవంబర్ 26,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణిచివేస్తూ ఇచ్చిన మాట తప్పడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు మిర్యాలగూడలో బుధవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ లు మాట్లాడుతూ బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తాం అని చెప్పిన ప్రభుత్వం సిగ్గు లేకుండా బీసీలను అణిచివేస్తూ ఉన్న రిజర్వేషన్లను కుదించి ఎన్నికలకు వెళ్లడాన్ని బీసీలు,బీసీ సంఘాలు తీవ్రంగావ్యతిరేకిస్తున్నాయని అన్నారు. బీసీల అణచివేత కుట్రలో భాగంగానే 22 శాతం ఉన్న రిజర్వేషన్లను 17 శాతానికి కుదించి ఎన్నికలకు వెళ్లడం వలన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2,486



మంది బీసీ సర్పంచ్ లు పదవులను కోల్పోవడం జరిగిందన్నారు.ప్రభుత్వం కల్పించిన ఈ రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలతో చెలగాటం ఆడుతుందని ఆయన హెచ్చరించారు. గతంలో బీసీ రిజర్వేషన్లు 33 శాతం నుండి 22 కు తగ్గించిన కేసిఆర్ కు ఏ గతి పట్టిందో కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అలాంటి గతే పడుతుందని వారు హెచ్చరించారు. రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ కూడా ఇప్పటికిప్పుడు ఎన్నికలునిర్వహించవలసినంత అవసరం ఏముంద ని ప్రశ్నించారు. కేంద్ర నిధులకు ఇంకా మూడు నెలలు సమయం ఉన్నప్పటికీ కూడా ఈ సమయంలో ఎన్నికలు నిర్వహించి బీసీలను చావుదెబ్బ కొట్టారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర లో ఉన్నటువంటి ప్రతి బీసీ సోదరుడు తిరగబడే సమయం వచ్చిందన్నారు. బీసీల అణచివేత ధోరణి మానుకోకపోతేప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జక్కా నాగేశ్వరరావు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కొర్రపిడిత సురేష్, ఉపేందర్, వెంకటేష్, వినోద్, మణి ,సతీష్ పాల్గొన్నారు.

# దేవాలయాలకు నూనె బహుకరించిన రాంబాబు

నార్కట్ పల్లి, నవంబర్ 26 ( ప్రజా జ్యోతి ): పట్టణంలో నెలకొన్నటువంటి శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి పార్వతీ రామలింగేశ్వర స్వామి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి దేవాలయంలో బుధవారం 15 కేజీల నువ్వుల నూనె బహుకరించారు నార్కట్ పల్లి వాసులు బండారు రాంబాబు ధర్మపత్ని రాజ్యలక్ష్మి దంపతులు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, అయ్యప్ప దేవాలయ చైర్మన్ బెల్లీ వెంకన్న ఆధ్వర్యంలోవారిని ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్, మండలంలోని అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**నల్గొండ నవంబర్ 26 (ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి సూచనలు మేరకు అడిషనల్ ఎస్పి రమేష్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం,







న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ.. రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాంగంలో పోలీసుల ప్రాధాన్యత ఎంతో విశిష్టమని, ప్రజల భద్రత, చట్ట అమలు, శాంతి పరిరక్షణలో పోలీసులు కీలక భూమిక వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డిఎస్పి మల్లారెడ్డి, ఏ.ఓ శ్రీనివాసులు,ఆర్.ఐ లు సంతోష్, శ్రీను, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ యం.పి.టి.సి

నార్కట్ పల్లి, నవంబర్ 26 ( ప్రజా జ్యోతి ): స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నార్కెట్‌పల్లి మండలం గోపాలయిపల్లి గ్రామానికి చెందిన మాజీ యం.పి.టి.సి మచ్చ ముత్యాలు వారి అనుచరులతో కలిసి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ చేరారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జేరిపోతుల భరత్ గౌడ్, బత్తుల ఉషయ్య, గోసుల భద్రాచలం, సట్టు సత్తయ్య, పాల్గొన్నారు.



# శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి

## ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే.రంగారెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 26(ప్రజాజ్యోతి)**

:ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు)సూర్యాపేట జిల్లా 23వ మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డు నుండి చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం బిగిపిడికి జెండాను జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి జెండాను ఎగరవేసి అనంతరం ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపోయిన కిరణ్ కుమార్ ప్రవేశపెట్టాడు.చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అధ్యక్షత వహించగా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే రంగారెడ్డి,పి.డి.ఎస్.యూ జాతీయ నాయకుడు పి.మహేష్,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు,పి.డి.ఎస్.యూ పూర్వ అధ్యక్షులు గంట నాగయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పి.డి.ఎస్.యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడత,తడిత ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని,శాస్త్రీయ విద్యా సాధనకై,అందరికీ సమానమైన విద్యాను అంధించాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని.ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను,మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని అన్నారు.ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా నిలిచింది ఈ క్రమంలో ప్రభుత్వ నిర్బంధంలో అనేకమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను ఈ సమాజం కోసం అర్పించారు వారిలో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్,చేరాలు, రంగవల్లి,వీరన్న,యానాల మల్లారెడ్డి వీరందరూ శాస్త్రీయ విద్యాసాధనకై,సమాజంలో అందరికీ సమానమైన విద్య,అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు వారి ఆశయ సాధనలో విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు.అనంతరం జిల్లా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పెండింగ్లో ఉన్న ఫీజు




రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని,సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని,ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది.ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి భరత్,జిల్లా నాయకులు రాకేష్,సాయి,వినయ్,నవీన్,పవన్,శ్రీధర్ అఖిల్,రాము,లెనిన్ ,విక్రమ్ వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.

# సూర్యాపేటలో గీతన్నల రణభేరి బహిరంగ సభనుజయప్రదం చేయండి

## కల్లుగీత కార్మికులు వేలాదిగా తరలిరావాలి

## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

## ఎల్గూరి గోవిందు,మడ్డి అంజిబాబు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాజ్యోతి):**

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28న సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేలాదిమంది కల్లుగీత కార్మికులతో గీతన్నల రణభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు గీత కార్మికులందరూ వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలుగురి గోవిందు,మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 28వ తేదీన కొత్త బస్టాండ్ భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి మహా ప్రదర్శన నిర్వహించి అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ




నిర్వహిస్తున్నామన్నారు. థిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ, ప్రధాన వక్తగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. నవంబర్ 29,30 తేదీలలో అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు హాజరవుతారని చెప్పారు. ఈ రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలోని గీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం అన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్, గునగంటి కృష్ణ , జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, పులుసు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, నవంబర్ 26,( ప్రజాజ్యోతి ):



మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విచ్చేస్తున్న సందర్భంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ప్రత్యేక స్వాగతాన్ని పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ కూడా పాడిపంటలతో ఎల్లప్పుడూ సుఖంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, వాసంశెట్టి గోవిందు, శ్రీరామ్, లక్ష్మీనారాయణ, తిరందాసు విష్ణు, షేక్ ఫయాజ్ తదితరులు ఉన్నారు.

# దేశ ప్రజల జీవన గ్రంథం రాజ్యాంగం న్యాయవాది ఉయ్యాల నర్సయ్య



మునగాల నవంబర్ 26 (ప్రజా జ్యోతి):%-

దేశ ప్రజల జీవన గ్రంథం మన రాజ్యాంగమని, అలాంటి పవిత్ర గ్రంథాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ఉయ్యాల నర్సయ్య అన్నారు. మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో ఉన్న జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలలో బుధవారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం మరియు లా డే సెమినార్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ"అంబేద్కర్ వంటి మహానుభావులు ఎన్నో కష్టాలు పడుతూ తయారు చేసిన రాజ్యాంగం నేడు పలు రకాల ప్రమాదాలను ఎదుర్కొంటోంది. ఇప్పటి వరకు 106 సార్లు పాలకులు తమ స్వప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని సవరించారు. అయినప్పటికీ, ప్రతి సంగుకాశంలోనూ న్యాయస్థానాలు రాజ్యాంగానికి రక్షణ కవచంలా నిలిచి దాని మౌలిక స్వరూపాన్ని కాపాడుతున్నాయి" అని పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న లక్ష్యాలు దెబ్బతినకుండా, ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా న్యాయవాదులు మరియు న్యాయస్థానాలు నిరంతరం పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. అలాగే విద్యార్థులు, యువకులు, ప్రజాతంత్ర శక్తులు కూడా రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల రాజ్యాంగ హక్కులు దోపిడీకి గురైతే దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడే బాధ్యత నేటి విద్యార్థి, యువత తరం మీద ఉందని నర్సయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అప్పారావు ,అధ్యాపకులు పి. గోపాలకృష్ణ, సురేష్, నరేష్, లెనిన్, శ్రీనివాస్, రాధిక, నాగమణి విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానికంలో బి ఆర్ ఎస్ సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలి

## - మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, నవంబర్ 26,( ప్రజాజ్యోతి ):



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటే ఎందుకు శ్రేణులు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. రెండవ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా బుధవారం పట్టణంలోని రెడ్డి కాలనీ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ మండల ఎన్నికల సన్నాహక సమావేశములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తో కలిసి భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి పార్టీ పటిష్టతను,కెసిఆర్ చేసిన 10 సంవత్సరాల అభివృద్ధి మార్కును నిరూపించాలన్నారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమములోచింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, మట్టపల్లి సైదయ్య యాదవ్, చౌగాని బిక్షం గౌడ్, ఒగ్గు జానయ్య, భోగవిల్లి వెంకటరమణ చౌదరి, పాశం నరసింహ రెడ్డి, జెట్టి లింగయ్య యాదవ్, సజ్జల శ్రీనివాస రెడ్డి, ఎలకాని రమణ, చేలిమెండ్ల పద్మయ్య, గజ్జల కోటిరెడ్డి, తుమ్మల ఫణి కుమార్, పులి జగదీష్ బాబు, శ్రీరాం, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, రాందాస్ నాయక్, మాలావాత్ రవీందర్ నాయక్, పోలగాని శ్రీను , హరిబాబు, చలికంటి యాదగిరి తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నోడల్ అధికారులకు కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలి

**మొదటి విడత ఎన్నికల నామినేషన్లు ప్రారంభమవుతున్న దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలి**

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**

నల్గొండ నవంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):



గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు గురువారం నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు, పి ఓ, ఏ పి ఓ లకు, జోనల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని, నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, సూక్ష్మ పరిశీలకులు, ఎంసీఎంసీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కమిటీ, ఎక్స్పెండిచర్ కమిటీ తదితర కమిటీల నోడల్ అధికారులుగా నియమించబడిన అధికారులు, వారికి సంబంధించిన విధులను ఇబ్బంది లేకుండా నిర్వర్తించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ ఆయా నోడల్ కమిటీల అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు, ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునఃచరణ చేసుకోని ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# దేవలమ్మ నాగారరం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి : సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )**





స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని దేవలమ్మ నాగారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కోయ్యలగూడెం అశోక్ రెడ్డి బాంకెట్ హాల్లో దేవలమ్మ నాగారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్, వార్డు అభ్యర్థుల ఎంపికతో పాటు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో గ్రామీణాభివృద్ధి రంగంలో అమలైన రహదారులు, చెరువుల పునరుద్ధరణ, పంచాయతీరాజ్ మరమ్మత్తులు, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన నీటివితరణ వంటి పథకాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. సంక్షేమ రంగంలో డబుల్ బెడ్రూం ఇండ్లు, రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి-శాదీముబారక్ వంటి పథకాలు ఎంతమందికి ఎలా ఉపయోగపడ్డాయో ఇంటింటికీ వెళ్లి వివరించాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో దేవలమ్మ నాగారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగారం నూతన ఎస్ఐగా చిరంజీవి



**నాగారం నవంబర్ 26 ప్రజా జ్యోతి.**

నాగారం నూతన ఎస్ ఐ గా ఎస్.చిరంజీవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నల్గొండ టూ టౌన్ నుండి ఆయన నాగారానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు

# అయ్యప్ప దేవాలయంలో ఘనంగా కలశపూజ, మహా పడిపూజ

## కుటుంబంతో కలిసి హాజరైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, నవంబర్ 26,( ప్రజాజ్యోతి ):**





మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా బుధవారం మహాకలశ పూజ, పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సతీమణి మాధవి, కుమారులు సాయి ప్రసన్న, ఈశ్వర గణేష్ లతో హాజరయ్యారు. కేరళ సాంప్రదాయ మంగళ వాయిద్యాల నడుమ అత్యధికంగా హాజరైన భక్తజన సందోహం నడుమ కలశాన్ని హిమాలయ కృష్ణారెడ్డి ఇంటి వద్ద నుండి అయ్యప్ప స్వామి దేవాలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో వినాయకుడు,సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్పలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. 18 మెట్ల మహా పడి పూజను కన్నుల పండుగగా వెలిగించి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, గురుస్వాములు దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి, నాగరాజు, నాయుడు, సామాజికవేత్త గుడిపాటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

## -జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా



**హుజూర్ నగర్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి)**

ప్రపంచ దేశాలలోని అన్ని రాజ్యాంగాలలో కెల్లా భారత రాజ్యాంగం సుదీర్ఘమైనదనీ, అత్యున్నతమైనదనీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో వారు కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26 వ తేదీన ఆమోదించబడిన సందర్భంగా ఈరోజును న్యాయ దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. 1612 వ సంవత్సరంలో ఆంగ్లేయులు భారత్ లోని సూరత్ ప్రాంతానికి చేరుకొని అక్కడ తమ వర్తకాన్ని ప్రారంభించి కాలక్రమేనా దేశవ్యాప్తంగా వారి వ్యాపారాన్ని విస్తరింప చేసుకొని 1857లో సిపాయిల తిరుగుబాటు తర్వాత భారత దేశ పాలన వ్యవహారాలలో జోక్యం చేసుకొని యావత్ భారతదేశాన్ని తమ ఆధీనంలోనికి తెచ్చుకున్నారని న్యాయమూర్తులు తెలిపారు. అప్పటినుండి ఆంగ్లేయులు తమకు అనుకూలంగా చట్టాలను తయారు చేసుకొని భారతీయులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా దేశ యావత్తు సంపదను దోచుకొని తమ దేశానికి తరలించారని పేర్కొన్నారు. తదుపరి జరిగిన భారత స్వాతంత్ర సంగ్రామం లో త్యాగధనుల కృషి ఫలితంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూల్చివేసి భారతానికి స్వాతంత్ర్య ఫలితాలు అందించారని న్యాయమూర్తులు స్వాతంత్ర్య సమరయోధులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చనగాని యాదగిరి, కాల్వ శ్రీనివాసరావు, షేక్ సైదా హుస్సేన్, భూక్య నాగేశ్వరరావు, కీతా వెంకటేశ్వర్లు, బానోతు శంకర నాయక్, జక్కుల వీరయ్య, మీసాల అంజయ్య, నాగరాజు నాయక్, బుడిగ నరేష్, నారాయణరెడ్డి, తదితర జూనియర్, సీనియర్ న్యాయవాదులు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తిచేయాలి

వలిగొండ నవంబర్ 26(ప్రజాజ్యోతి న్యూస్)

:ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు నిల్వ చేసిన వరి ధాన్యాన్ని కొనుగోళ్లు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం మండలంలోని ఎదుల్లగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి అధికారులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో పేరుకుపోయిన ధాన్యం నిల్వలను రైతులకు సమస్యలు తలెత్తకుండా మ్యాచర్ వచ్చిన వెంటనే తుకాలు వేసి లారీలు సమకూర్చి మిల్లులకు ఎగుమతులు చేయాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం ఎగుమతులు చేసేటప్పుడు విడిగా ట్యాబ్ ఎంట్రీ చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఆయన వెంట తహశీల్దార్ దశరథ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ రెడ్డి, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

**రాత్రిళ్లు మరింత పెరిగిన చలి తీవ్రత**

**చలి తీవ్రతో సాయంత్రం వేళల్లో రోడ్లు నిర్మానుష్యం**

**నాగార్జునసాగర్ నవంబర్ 26 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ హిల్‌కాలనీ,పైలెన్ కాలనీలతో పాటు పరిసర గ్రామాలలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత భారీగా పెరిగింది.బుధవారం పట్టణంలో చలి కారణంగా పట్టణ ప్రజలు,ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ఉదయం,సాయంత్రం వేళల్లో చలిగాలుల ప్రభావం అధికంగా ఉంటోంది.సూర్యుడు వచ్చినప్పటికీ,చలి తీవ్రత తగ్గకపోవడం



వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి సంకోచిస్తున్నారు. ఉదయం 9 గంటల వరకు కూడా రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు,నిత్యావ సరాలు చలి నుంచి ఉపశమనం కోసం ప్రజలు స్వెటర్లు,దుప్పట్లు,మరియు వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు.?ముఖ్యంగా వ్యవసాయ కూలీలు,రోజువారీ పనులు చేసుకునేవారు చలి ప్రభావం వల్ల వేకువ జామున పనులకు వెళ్లడానికి కష్టపడుతున్నారు.పలుచోట్ల,ప్రజలు చలి మంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.వాతావరణ మార్పుల దృష్ట్యా,వైద్యులు శ్వాసకోశ సంబంధిత సమస్యలు,జలుబు,దగ్గ వంటి అనారోగ్యాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,వెచ్చని ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

నాగార్జునసాగర్ నవంబర్ 26 ప్రజా జ్యోతి

?నాగార్జునసాగర్ నందికొండ పట్టణంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అలుపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.? నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో 76వ భారత రాజ్యాంగ వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ ఎస్సీ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు అలుపురి శీను హిల్ కాలనీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేది కేవలం చట్టాలకు మాత్రమే కాదు,అది



దేశంలో సామాజిక న్యాయం సమానత్వం,స్వేచ్ఛ మరియు స్థాపించడానికి డాక్టర్ అంబేద్కర్ ప్రత్యేక కృషి చేశారు,అని అన్నారు ఈ కార్యక్రమంలో దాసు,కిషోర్ కుమార్, కీస్వాల్,లక్ష్మయ్య,వర్షిత.తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన బీసీ రిజర్వేషన్లు తప్పులతడక

**బీసీలను మోసం చేస్తున్న ప్రభుత్వం**

**జీవో 46 రద్దుచేసి బీసీలకు న్యాయం చేయాలి**

**42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలు నిర్వహించాలి**

**మాజీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్**

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 26, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల కోసం తీసుకువచ్చిన జీవో 46 ను వెంటనే రద్దు చేసి ఎన్నికలను నిలిపివేయాలని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని సుర్వి యాదయ్య గౌడ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను కల్పించాకే



ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి నేడు 22 శాతం కూడా ఇవ్వకుండా ఎన్నికల నిర్వహించడం దారుణమన్నారు. అనేక గ్రామాలలో బీసీలకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నది అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో 31 గ్రామపంచాయతీలు ఉంటే బీసీలకు కేవలం నాలుగు గ్రామపంచాయతీలనే కేటాయించారని విమర్శించారు. చాలా గ్రామాలలో నాలుగు, ఐదు శాతం కూడా సర్పంచుల స్థానాలను కేటాయించలేదన్నారు. రాష్ట్రంలోని కొన్ని మండలాలలో అసలు బీసీలకు సర్పంచుల స్థానాలు కేటాయించకుండానే ఎన్నికలకు వెళ్తున్నారని దుయ్యబట్టారు. తప్పుల తడకగా రూపొందించిన బీసీల రిజర్వేషన్లతో బీసీలకు తీరని అన్యాయాన్ని చేస్తున్నది అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రకటించిన రిజర్వేషన్లతోనే సర్పంచ్ల ఎన్నికలను నిర్వహిస్తే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని యాదయ్య గౌడ్ హెచ్చరించారు. తక్షణమే ఎన్నికలను రద్దుచేసి 42 శాతం బీసీల రిజర్వేషన్లను అమలు చేశాకే ఎన్నికలు పెట్టాలని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

# కుమ్మరులు రాజకీయంగా ముందుకు సాగాలి

**స్థానిక సంస్థల ఎన్నికలలో కుమ్మర్లు పోటీ చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మరులకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ అండగా ఉంటుంది**

**తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం**

**నల్గొండ నవంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

దశాబ్ద కాలం నుండి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ



మనిషి మొనగాడకు ప్రతిరూపమైన కుమ్మర కులస్తులందరూ రాజకీయంగా ఐక్యతతో ముందుకు సాగాలని రాష్ట్ర తెలంగాణ కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచు వార్డ్ మెంబర్ జడ్పిటిసి ఎంపీటీసీగా ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో కుమ్మర్లు పోటీ చేసి రాజకీయ ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు నడికుడ జయంతి రావు ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం ఆధ్వర్యంలో రాష్ట్ర కుమ్మరులకు అండగా ఉంటూ….. కుమ్మర్ల ఐక్యత కోసం కుమ్మర్ల ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మొత్తం కుమ్మరిలకు కూడా చెందాలని రాష్ట్రవ్యాప్తంగా కుమ్మర్లకు అండగా నిలుస్తున్నారు. కుమ్మర్లు కూడా జిల్లా వ్యాప్తంగా మండల వ్యాప్తంగా గ్రామ వ్యాప్తంగా ఐక్యతతో ముందుకు సాగి రాజకీయంగా ముందుకు సాగాలని కోరారు.

# గిడ్డంగులలో ధాన్యం నిల్వతో లాభాలు పొందవచ్చు

**జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా,ఏ.మరియాదాస్**

**గరిడేపల్లి,నవంబర్,26 (ప్రజాజ్యోతి):**

రైతులు తమ పంటలను గిడ్డంగుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో నిల్వచేస్తే గణనీయమైన లాభాలు పొందవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా,ఏ.మరియాదాస్ పేర్కొన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో (వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్) %ఆ% (నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్) పై రైతులు,వ్యాపారులు మరియు పప్పు మిల్ యజమాను లకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి,దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు. పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించారు. రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవ చ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుం దని అన్నారు.ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు.నిల్వ సమయంలో హెర్మటిక్ బ్యాగ్ ల ఉపయోగాల గురించి తెలియజేశారు.డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందన్నారు.ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం అమ్ముకోవచ్చు అన్నారు. అనంతరం రైతులను నేరేడుచర్లలోని స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగుల సంస్థకు తీసుకెళ్లి ధాన్య నిలువ గురించి ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్,ఏ కిరణ్,పి.అక్షిత్ సాయి,ఎన్ సుగంధి మరియు వివిధ గ్రామాలకు చెందిన 50 రైతులు పాల్గొన్నారు.

